చిన్నారిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

కౌన్సిలర్ కుమారుడికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట టౌన్, ఆగస్టు 16 : పట్టణానికి చెంది మున్సిపల్ కౌన్సిలర్ తాహేర్‌పాషా కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని పారమిత వాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చిన్నారిని పరామర్శించి వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డాక్టర్లకు సూచించారు.

ఎల్ -27 లిఫ్ట్ నుంచి సాగు నీళ్లివ్వకపోతే ఉద్యమిస్తాం : బీఆర్ఎస్

ఎల్ 27 లిఫ్ట్‌లోని మోటార్లు

నేరేడుచర్ల, ఆగస్టు 16 : అధికారులు ఎల్-27 ఎత్తిపోతల పథకం ద్వారా తక్షణమే సాగునీటిని విడుదల చేయకపోతే రైతులతో కలిసి ఉధ్యమం చేపడుతామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రైతులు అడగ్గానే ఎల్-27 ద్వారా నీళ్లు సరఫరా చేశారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ, ఎత్తిపోతల పథకం పక్కనే సాగర్ కాల్వ ద్వారా నీళ్లు వెళ్తున్నప్పటికీ సాగు నీరు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. అధికారులకు పలు మార్లు మొరపెట్టుకున్న మోటార్ల మరమ్మతులు చేస్తున్నామని, కరెంట్ సరఫరా రావడం లేదని, సిబ్బందికి జ్వరం వచ్చిందని సాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై ఇటీవల పలు పత్రికల్లో వార్తలు ప్రచురితం కాగా రెండు, మూడ్రోజుల పాటు లిఫ్ట్‌ను నడిపి నిలుపి వేశారన్నారు. 48 గంటల్లో లిఫ్ట్ ద్వారా నీరు విడుదల చేసి రైతన్నలను ఆదుకోక పోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఎల్ -9 కాల్వ కింద రైతులను ఆదుకోవాలి : సీపీఐ

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 16 : సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని ఎల్-9 కాల్వ కింద రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గరిడేపల్లి నుంచి అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా గారకుంట తండా వద్ద సాగర్ కాల్వపై వంతెన నిర్మాణంలో భాగంగా చిన్న గూనలు వేయడంతో మండలంలోని గానుగబండ, కొండాయిగూడెం, గంగా నగర్, హనుమంతులగూడెం, కల్మలచెర్వు గ్రామాల పరిధిలోని వందలాది ఏకారాల్లో వరి ఎండిపోతుందన్నారు. అధికారులు స్పందించి చిన్న గూనలు తొలగించి పెద్దవి నిర్మించి సాగు నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతతో రోగాలు మాయం : జడ్పీ సీఈఓ

అక్కలదేవిగూడెంలో గాబుల్లో నీటిని పారబోయిస్తున్న జడ్పీ సీఈఓ అప్పారావు

చివ్వెంల, ఆగస్టు 16 : ప రిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు మాయమవుతాయ ని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మండల పరిధిలోని అక్కలదేవిగూడెంలో శుక్రవారం డ్రైడే, ఫీవర్ స ర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి, సమస్యలు గుర్తించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోశ్ కుమార్, ఎంపీఓ దయాకర్, పంచాయతీ కార్యదర్శి, ఆశ కార్యకర్తలున్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల, ఆగస్టు 16 : ఎన్నికల్లో ప్రకటించిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో చేపట్టే చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు. సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, పీఓడబ్ల్యూ నియోజకవర్గ అధ్యక్షుడు చందబోయిన లక్ష్మి ఉన్నారు.

హిందువులపై దాడులకు నిరసనగా ర్యాలీ

నేరేడుచర్ల, ఆగస్టు 16 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా శుక్రవారం నేరేడుచర్ల ఐక్య హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింటు M/s.Shriram Finance Ltd., Thirumalagiri Branch వారు ఇచ్చిన బోగొట్టో ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టరు తనఖా చేయించుకొని శ్రీ/శ్రీమతి మల్లెపాక ధనలక్ష్మి, భర్త:బాబు గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు కావున సదరు వ్యవహారముకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్ కోర్టు వివాదము తదితర అభ్యంతరములు ఉన్నయెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

ఆస్తివివరాలు: జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్‌రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోను, జిల్లాపరిషత్తు నల్లగొండ, మండల పరిషత్తు తిరుమలగిరి, గ్రామపంచాయితీ బోర్డు తిరుమలగిరి తిరుమలగిరి రెవిన్యూ గ్రామ శివారునందు గల సర్వె నెంబర్ 486ఊ/1 మింజంలే విస్తీర్ణము 290.00 చ.గ.లు సరియగు 242.47 చ.మీటర్లు గల ఖాళీ స్థలము భాగ నెం.7, బి.సి. కాలనీ ఏరియాలో ఉంది ఈ దిగువ హద్దులు కలిగి ఉన్నది. **హద్దులు:** ఉత్తరం: 15 అడుగుల దారి, దక్షిణం:కందుకూరి సోమయ్య గారి ఖాళీ స్థలము, తూర్పు: బోద వెంకటయ్య గారి ఖాళీ స్థలము, పడమర: జలగం సోమయ్య గారి ఇల్లు

నల్లెల్ల సురేందర్, న్యాయవాది
ఇంటి నం.1-8-489, హరిత రెసిడెన్సీ, బాలసముద్రం, హనుమకొండ, ఫోన్ నెం.9849365117.

పెద్దగట్టు ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు

చివ్వెంల, ఆగస్టు 16 : రెండేండ్లకు ఒకసారి జరిగే పెద్దగట్టు లింగమంతులస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ ఇన్స్పెక్టర్ బి.సుమతి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు నల్లగొండ సహాయ కమిషనర్ దేవాదాయ శాఖకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 20 రోజుల వరకు దరఖాస్తుకు అవకాశం ఉందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, త్రార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580

NT- 332617

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: సల్లగొండ.

సల్లగొండ : 9182777626	సల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తాటిపర్తి : 9182777638

కలెక్టరేట్‌లో ఐరిష్ బయోమెట్రిక్

కలెక్టరేట్‌లో ఐరిష్ బయోమెట్రిక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు 16 : సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో ఐరిష్ బయోమెట్రిక్ (ముఖ గుర్తింపు ద్వారా హాజరు) పరికరాన్ని శుక్రవారం ఏర్పాటు చేసి పనిచేసే విధానాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ సిబ్బంది మొత్తం ప్రతిరోజు ఐరిష్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్‌రెడ్డి, ఉద్యోగులు ఉన్నారు.

భార్యను హతమార్చిన భర్త అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజశేఖర్

సూర్యాపేటటౌన్, ఆగస్టు 16 : ఇటీవల భార్య మెడకు జే వైర్ చుట్టి హత్య చేసిన కేసులో నిందితుడైన భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సమావేశంలో ఎస్ఐ బి.కుశలవ్, ఎం.లింగయ్య, శంకర్, సిబ్బంది ఉన్నారు.

ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి : ఏఈఓ

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఈఓ ముత్తయ్య

సూర్యాపేట రూరల్, ఆగస్టు 16 : ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా వృద్ధి చెందవచ్చని వ్యవసాయ విస్తరణాధికారి ముత్తయ్య అన్నారు. మండల పరిధిలోని కేసారం గ్రామ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి.శశికుమార్, క్షేత్ర సహాయకులు యానాల సుధాకర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

బొడ్రాయిబజార్, ఆగస్టు 16 : పేదలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శవర్గ సభ్యుడు గోకినపల్లి వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ శివారు సర్వే నెంబర్-126లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారితో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అభిల్‌కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సగం మంది రైతులకే రుణమాఫీ : బీఆర్ఎస్

మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తిరుమలగిరి(తుంగతుర్తి), ఆగస్టు 16 : కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ సగం మంది రైతులకు కూడా కాలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్భాటాలు, మోసాలతో ప్రజలను మభ్యపెట్టి చేసే పాలన ఎంతోకాలం మనుగడ సాగించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

అట్రాసిటీ కేసుపై విచారణ

రావులపల్లిలో విచారణ చేస్తున్న డీఎస్పీ రవి

తిరుమలగిరి (తుంగతుర్తి), ఆగస్టు 16 : ఈనెల 5న మండల పరిధిలోని మానాపురం గ్రామానికి చెందిన లకావత్ సురేశ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదు చేయడంతో డీఎస్పీ రవి శుక్రవారం దీనిపై విచారణ చేపట్టారు. సురేశ్ నాలుగేండ్లుగా రావులపల్లి శివారులోని విజయ్‌కుమార్‌కు చెందిన వ్యవసాయ భూమిని కౌలు చేస్తున్నాడు. ఈ భూమిని విజయ్‌కి విక్రయించిన గట్టు సోమయ్య అతడి కుమారుడు శ్రీకాంత్ ఈ నెల 4న వ్యవసాయ భూమి వద్దకు వచ్చి సురేశ్‌ను ఇక్కడ ఎందుకు సాగు చేస్తున్నావ్ అని బెదిరించడమే కాకుండా రాయలేని మాటల్లో దూశించి పత్తి పంటను ధ్వంసం చేశారు. ఈ విషయమై బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు అట్రాసిటీ కేసు నమోదైంది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ రవి రావులపల్లిలో పర్యటించి కేసు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలను పై అధికారులకు పంపుతామని ఆయన తెలిపారు. ఆయన వెంట తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, సిబ్బంది ఉన్నారు.

డంపింగ్ యార్డుకు స్థలం కేటాయింపు

మండల కేంద్రంలో డంపింగ్ యార్డుకు స్థలాన్ని పరిలిస్తున్న తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి

మద్దిరాల, ఆగస్టు 16 : మండల కేంద్రంలో డంపింగ్ యార్డు కోసం స్థలాన్ని ఎంపిక చేసినట్లు తాసీల్దార్ అమీన్‌సింగ్ గురువారం తెలిపారు. గతంలో ఉన్న డంపింగ్ యార్డు కేజీబీవీ పాఠశాలకు సమీపంగా ఉండటంతో ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాలతో మరో స్థలాన్ని పరిశీలించి ఎంపీడీఓ సత్యానారాయణ రెడ్డికి సూచించినట్లు ఆయన చెప్పారు.

వీఓఏ కాజేసిన డబ్బు ఇప్పించాలని వినతి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గోరెంట్ల సంఘబంధం సభ్యులు

మద్దిరాల, ఆగస్టు 16 : మహిళా సంఘ బంధం సభ్యుల నగదు కాజేసిన గోరెంట్ల-2 వీఓఏపై చర్యలు తీసుకొని తమ డబ్బులు తమకు ఇప్పించాలని గోరెంట్ల మహిళ సంఘ బంధం సభ్యులు శుక్రవారం తాసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ సంఘబంధం-2 నుంచి వీఓఏ రూ.28లక్షలు తీసుకున్నట్లు ఆరోపించారు. దీనిపై గ్రామ సభలో నిలదీస్తే తానే తీసుకున్నట్లు ఒప్పుకొని తిరిగి చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతన్నాడన్నారు. చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విష జ్వరాల నుంచి కాపాడాలి : సీపీఎం

బొడ్రాయిబజార్, ఆగస్టు 16 : అంటు వ్యాధులు, విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆరోపించారు. మల్లు వెంకట నర్సింహారెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగిన సీపీఎం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. వర్షాల కారణంగా టైఫాయిడ్, చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులతో జనం బాధ పడుతున్నారని, ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, ఎల్గూరి గోవింద్, నరసింహరావు, దండ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పాస్టర్‌పై దాడి అమానుషం : ప్రభాకర్

బొడ్రాయిబజార్, ఆగస్టు 16 : హైదరాబాద్‌లోని గాజులరామారం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో ప్రార్థనా మందిరంలో పాస్టర్ దైవ ప్రసాద్‌ను కొందరు యువకులు గురువారం రాత్రి తీవ్రంగా కొట్టి చర్చిని ధ్వంసం చేయడాన్ని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో ఖండించారు. పోలీసులు వెంటనే దర్యాప్తు నిర్వహించి నిందితులను శిక్షించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 16 : నాగారం మండలం పేరబోయినగూడెం నంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు. డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు..

వడదెబ్బతో మహిళ మృతి

నాగారం, ఆగస్టు 16 : మండల పరిధిలోని వర్ధమానుకోటలో వడదెబ్బతో గురువారం మహిళ మృతి చెందినది. ఉడుతల యాదమ్మ(60) రోజు మాదిరిగానే కూలి పనికి వెళ్లి ఇంటికి వచ్చి అకస్మాత్తుగా మృతి చెందినదని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సోమ నర్సయ్య

తిరుమలగిరి (నాగారం), ఆగస్టు 16 : నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా ఆవాసం విజయనగర్ కాలనీ ఆంజనేయస్వామి గుడి వద్ద 365బీ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో శుక్రవారం వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి పరిధిలోని తొండ గ్రామానికి చెందిన వేల్పుల సోమనర్సయ్య(46) సూర్యాపేటలో నివాసముంటున్నాడు. స్వగ్రామంలో శుభ కార్యానికి బైక్‌పై వెళ్లి తిరిగి సూర్యాపేటకు వెళ్తుండగా నాగారం బంగ్లా ఆవాసం విజయనగర్ కాలనీ సమీపంలోని ఆంజనేయస్వామి గుడి వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో సోమనర్సయ్య తల రోడ్డుకు బలంగా తగిలి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడు ఈటూరు వీఆర్వోగా పని చేసి ప్రస్తుతం బీసీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎస్ఐ ఐలయ్య కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చింతలపాలెం, ఆగస్టు 16 : కోదాడ పట్టణానికి చెందిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడకు చెందిన షేక్ మీరా(32) ఈ నెల 15న చింతలపాలెం మండలంలోని దొండపహాడ్‌లో బైక్ కొనుగోలు చేసేందుకు తన మిత్రుడు వీరబాబుతో కలిసి వచ్చాడు. అనంతరం ఇరువురు పులిచింతల ప్రాజెక్టును సందర్శించి తిరిగి కోదాడకు బయలుదేరారు. ఈ క్రమంలో దొండపహాడ్ శివారులోని మూలమలుపు వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి కిందపడగా మీరా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెనుక కూర్చున్న వీరబాబుకి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఇరువురిని జగ్గయ్యపేటలోని దవాఖానకు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్తుండా మార్గ మధ్యంలో మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

మేళ్లచెర్వు : వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

సూర్యాపేటలో ప్రత్యేక పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నేరేడుచర్ల/పాలకవీడు/నూతనకల్/మఠంపల్లి/మేళ్లచెర్వు/ బొడ్రాయి బజార్, ఆగస్టు 16 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషిమాత, వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయాల్లో, నేరేడుచర్ల మండలంలోని అన్నపూర్ణ విశ్వేశర ఆలయం, పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ కొదండ రామాలయం, మఠంపల్లి మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయం, మట్టపల్లి లక్ష్మీనరసింహుడి ఆలయం, మేళ్లచెర్వు మండల కేంద్రంలోని పనదుర్గ అమ్మవారితో పాటు శివాలయంలో రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయపూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర ఉన్నారు.

నేటి నుంచి అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

విగ్రహ పత్రిష్ఠ ఉత్సవాలకు చేసిన ఏర్పాట్లు

నేరేడుచర్ల, ఆగస్టు 16 : పట్టణంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో నేటి నుంచి 19 వరకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. లింగాల గ్రామానికి చెందిన వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జొన్నపట్ల కిశోర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈనెల 19న విగ్రహ ప్రతిష్ఠ అనంతరం మహా అన్నదానం నిర్వహించనున్నారు. భక్తులకు పెద్ద ఎత్తున హాజరు కానున్న నేపథ్యంలో కమిటీ అన్ని ఏర్పాట్లను చేశారు.

లైంగికదాడికి పాల్పడిన నిందితులను శిక్షించాలి

నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

నేరేడుచర్ల, ఆగస్టు 16 : వైద్యురాలిపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు నాగిణి, శృతి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా శ్రీలతా రెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

నేడు సూర్యాపేటలో వైద్య సేవలు బంద్

సూర్యాపేటటౌన్, ఆగస్టు 16 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు 24గంటల పాటు దేశవ్యాప్తంగా వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ డాంగే, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎల్.రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోల్‌కతాలో మహిళా జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి, హత్యను నిరసిస్తూ ఈ నెల 17న ఉదయం 6గంటల నంచి 18వ తేదీ ఉదయం వరకు రోగులకు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కేవలం ఐపీ సేవలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. 17న ఉదయం 6గంటలకు మెడికల్ కళాశాల నుంచి పాత బస్టాండ్, పీఎస్ఆర్, వాణిజ్యభవన్, శంకర్ విలాస్ సెంటర్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

తాసీల్దార్ మంగకు సన్మానం

మఠంపల్లి : తాసీల్దార్ మంగను సన్మానిస్తున్న అరుణ, తదితరులు

మఠంపల్లి, ఆగస్టు 16 : విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను ఉత్తమ తాసీల్దార్‌గా గఅవార్డు అందుకున్న మంగా రాథోడ్‌ను శుక్రవారం హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోతబత్తిని అరుణ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ జానిబాషా, జూనియర్ అసిస్టెంట్ మోహన్‌కృష్ణ, ఉపేంద్ర, అప్పయ్య, అజీజ్, రికార్డు అసిస్టెంట్ సతీశ్, చిన్నయ్య, వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులకు సన్మానం

కోదాడ రూరల్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలు పొందిన ప